నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

ఆదివారం 31 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 31, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు : 8
PAGES

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై కసరత్తు



## ఫిబ్రవరి 6వరకు ఓటర్ల నమోదు

ఏప్రిల్ 4 నాటికి తుది ఓటర్ల జాబితా 2లో..

జూన్ 8లోపు ఉప ఎన్నిక పూర్తికి ఎలక్షన్ కమిషన్ సన్నాహాలు

ఓటర్ల నమోదుపై రాజకీయ పార్టీల దృష్టి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన నల్ల గొండ - వరంగల్ - ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఉప ఎన్నిక కోసం కసరత్తు మొదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘానికి శుక్రవారం లేఖ రాయడంతో ఉప ఎన్నిక తెరపైకి వచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం లేఖ సారాంశం ప్రకారం ఫిబ్రవరి 6వరకు ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించారు. ఏప్రిల్ 4నాటికి తుది ఓటర్ల జాబితా ప్రకటించడంతోపాటు జూన్ 8 నాటికి ఉప ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కీలకం కావడంతో రాజకీయ పార్టీలు రంగంలోకి దిగేందుకు సన్నాహకాలు చేస్తున్నాయి.

*- నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ)*

# సైన్స్ ఫెయిర్‌కు సన్నద్ధం

జనవరి రెండో వారంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

19 నుంచి 25వరకు 'ఇన్‌స్పైర్ మానక్' అవార్డు ప్రదర్శనలు

విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక అభివృద్ధిపై ప్రాజెక్టులకు అవకాశం

వర్కింగ్ మోడల్స్‌కు ప్రాధాన్యం 5లో..

**ఆన్‌లైన్‌లో నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయం**

విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక (విజ్ఞాన, గణితశాస్త్ర) నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు పదునుపెట్టే జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్టులు, ఇన్‌స్పైర్ మానక్ అవార్డు ప్రదర్శనలు ఈ విద్యా సంవత్సరం ఆన్‌లైన్‌లో నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. ప్రదర్శనలు ఆన్‌లైన్‌లో చేసేందుకు అవసరమైన అంశాలను సన్నద్ధం చేసేలా జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది. సమాజం కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ అనే ప్రధాన అంశంతో పాటు ఇన్‌స్పైర్ మానక్ అవార్డులు (2022-23)కు ఎంపికైన 143 ప్రాజెక్టుల ప్రదర్శన ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రదర్శనకు సూచించిన అంశాల్లో వర్కింగ్ మోడల్స్‌కు ప్రాధాన్యం కల్పించనున్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శన వీడియో పంపించాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి ప్రదర్శనలో ఎంపికైన ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి పంపిస్తారు.

*- రామగిరి, డిసెంబర్ 30*




# న్యూ ఇయర్ వేడుకకు వేళాయె..!



నల్లగొండలో రంగులు కొంటున్న యువతులు

2023కు వీడ్కోలు పలికి 2024కు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు

ఆటాపాటలతో పాటు సంబురాలకు సిద్ధమవుతున్న ప్రజలు 4లో..

బేకరీలు, రెస్టారెంట్లు, హోటళ్లు, స్వీట్ షాపుల్లో ప్రత్యేక ఆఫర్లు

అబ్బురపరిచే రంగవల్లుల కోసం విరివిగా రంగుల కొనుగోళ్లు

గతించిన ఏడాదికి వీడ్కోలు చెప్తూ.. కొంగొత్త ఆశలతో నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికేందుకు నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంతా సిద్ధమవుతున్నారు. ఆదివారం రాత్రి అంబురాన్నంటేలా సంబురాలు చేసుకొని ఆటాపాటలతో ఉత్సాహంగా గడిపి అర్ధరాత్రి వేళ నయా సాల్‌కు వెల్‌కం పలికేలా యువత ఏర్పాట్లలో నిమగ్నమైంది. కాలనీలు, అపార్ట్‌మెంట్లలో న్యూ ఇయర్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించగా.. కేక్‌లకు పెద్ద ఎత్తున ఆర్డర్లు ఇస్తున్నారు. శనివారం సాయంత్రం నుంచే న్యూ ఇయర్‌కు అవసరమైన వస్తువుల కొనుగోళ్లు చేపట్టడంతో షాపులు కిటకిటలాడాయి.

*- రామగిరి, డిసెంబర్ 30*

# ఆధార్ అవస్థలు

అప్డేట్ కోసం బారులు దీరుతున్న జనం

పథకాల దరఖాస్తుకు ఆందోళనతో ఉరుకులు పరుగులు 8లో..

ఆధార్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచే పడిగాపులు



భువనగిరిలోని ఎస్‌బీఐ ఎదుట ఆధార్ అప్డేట్ కోసం బారులుదీరిన జనం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 5 గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో ప్రజలు ఆధార్ అప్డేట్ కోసం పరుగులు పెడుతున్నారు. పేరు, పుట్టిన తేదీ, ఇంటి అడ్రస్ తప్పుగా ఉంటే సరిచేసుకునేందుకు పట్టణంలోని మీ సేవ, బ్యాంకుల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలకు వెళ్తున్నారు. జనం పెద్ద ఎత్తున వస్తుండడంతో ఆధార్ సెంటర్లు కిక్కిరిసిపోతున్నాయి. ఆధార్ అప్డేట్ కోసం పనులు మానుకొని ఉదయం 7గంటల నుంచి సాయంత్రం వరకు పడిగాపులు గాయాల్సి వస్తున్నది.

*- భువనగిరి అర్బన్, డిసెంబర్ 30*

# హద్దు దాటితే చర్యలు

**న్యూ ఇయర్ వేడుకల్లో సూచనలు పాటించాలని పోలీస్ శాఖ ఆదేశాలు**

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక 4లో..